సర్ కట్టమంచి రామలింగారెడ్డి మహిళా కళాశాల, ఏలూరు.
(ఆదికవినన్నయవిశ్వవిద్యాలయం, రాజమహేంద్రవరంఅనుబంధసంస్థ )
వట్లూరు (పోస్ట్ ),పెదపాడుమండలం, ఏలూరుజిల్లా

# సంక్రాతి సంబరాలు

సంక్రాంతి అనగా నూతన క్రాంతి . సూర్యుడు మకర రాశిలో ప్రవేశించడాన్ని మకర సంక్రమణము అంటారు.అయితే ఈ సంక్రమణాన్నే సంక్రాంతి అంటారు. నవ్యాంధ్రప్రదేశ్, తమిళనాడు రాష్ట్రాలలో ప్రముఖంగా జరుపుకుంటారు . ఈ పండుగను పెద్ద పండుగగా ఆంధ్రులు జరుపుకుంటారు. సంక్రాంతిని మూడు రోజుల పాటు ఎంతో ఆనందంగా చేసుకుంటారు. మొదటి రోజు భోగి, రెండవ రోజు మకర సంక్రాంతి, మూడవ రోజు కనుమ. కొన్ని ప్రాంతాలలో నాలగవ రోజు ముక్కనుమగా జరుపుకుంటారు. ఈ మూడు రోజులలో మొదటి రోజు భోగిమంటలతో, రెండవ రోజు పొంగలి, పిండివంటలతో, పితృ దేవతల, దేవుళ్ళ పూజలతో, మూడవ రోజు గో పూజలతో అలాగే మాంసప్రియులకు మంచి కూరలతో, మూడురోజుల పండుగ ఎంతో ఆనందంగా కొనసాగుతుంది.

సర్ కట్టమంచి రామలింగా రెడ్డి మహిళా కళాశాల నందు తెలుగు విభాగము 10 -01-2024 తేదీన డిగ్రీ విద్యార్థుల కోసం “సంక్రాంతి సంబరాలు ” కార్యక్రమము నిర్వహించింది.

ఈ కార్యక్రమములో కళాశాల ప్రధానాచార్యులు శ్రీమతి పి. శైలజ గారు మాట్లాడుతూ పుష్యమాసంలో హేమంత ఋతువులో అతి చల్లని గాలులు, మంచు కురిసే కాలంలో సూర్యుడు మకరరాశిలోకి మారగానే వచ్చే మకర సంక్రాంతికి ఎంతో ప్రాముఖ్యం ఉంది. ఇది జనవరి నెలలో వస్తుంది. మకర సంక్రాంతి రోజున సూర్యుడు ఉత్తరాయణలో అడుగు పెడతాడు. ఈ రోజు నుండే స్వర్గ ద్వారాలు తెరచి ఉంటాయని పురాణాలు తెలుపుతున్నాయి. ఈ పండుగ చలికాలంలో రావడంచే నువ్వులు , బెల్లం తినడం అనేది ఆరోగ్యానికి చాలా మంచిది. ఇవి వంటికి వేడిని ఇచ్చే ఆహార పదార్థాలు కాబట్టి బంధానికి మంచి ఆరోగ్యానికి గుర్తుగా ప్రత్యేకంగా ఈ స్వీట్లను పంచుతారు అని నేటి యువ తరానికి

ఆనాటి కాలంలో సంక్రాంతి ఏ విధంగా జరుపుకుంటారో తెలియజేశారు అలాగే శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధి చెందుతున్న కొద్దీ సంప్రదాయాల స్థానంలో కృత్రిమత చోటు చేసుకుంటుందని తెలియజేశారు.



